ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం fb.com/vaartha

PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 299, పేజీలు : 08+4 వెల : 6.50


**నా ఇమేజ్ దెబ్బతీసేందుకు వేలకోట్ల ఖర్చు: రాహుల్**

**కొవిడ్‌తో రైళ్లల్లో తగ్గిన వృద్ధుల ప్రయాణాలు**



## హైకోర్టు ఉత్తర్వులపై స్టేకు
# సుప్రీం నో

**ప్రభుత్వానికి కొంత ఊరట, నిర్మాణ పనుల పరిమితిపై స్టే**

**విజయవాడ, నవంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అంశంపై ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు కొంత వరకు ఊరట నిచ్చింది. ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వలేదు.అయితే నిర్దిష్ట వ్యవధిలో రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్న ఆ కోర్టు నిర్ణయంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్టే ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు ఈ విషయంలో ఇచ్చిన తీర్పుపై కీలక వ్యాఖ్యలు చేసింది. నెల రోజుల్లో కొన్ని పనులు, ఆరు నెలల్లో మరికొన్ని పనులు చేయాలని హైకోర్టు ఎలా ఆదేశిందని ప్రశ్నించింది.ప్రభుత్వాన్ని హైకోర్టు నడిపిస్తుందా? అని అడిగింది. కోర్టే అన్ని నడిపితే మంత్రివర్గం, ప్రభుత్వం ఎందుకని ఘాటు గానే వ్యాఖ్యానించింది. హైకోర్టు ఈ విషయంలో తన పరిధిని అతిక్రమించిందని సుప్రీం కోర్టు అబి ప్రాయపడింది.హైకోర్టు ప్రభుత్వాన్ని నడిపిస్తుందా? లేక పట్టణ ప్రణాళికాసంస్థా? అని వ్యాఖ్యానిం చింది. అభివృద్ధిని ఒకే చోట ఎలా నిర్వహిస్తారు. మరోచోట అభివృద్ధి చేయకూడదనడం ఎలా సబబు అని న్యాయస్దానం సూటిగానే ప్రశ్నించి నిర్మాణ పనులపై పరిమితులు విధిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.అమరావతి అంశంలో ఇంకా లోతుగా అధ్యయనం చేయాలని అభిప్రాయపడింది.

రాజధాని ఎక్కడ ఉండాలనేదికుడా కోర్టు నిర్ణయిం చాలా? అని ఆశ్చర్యం వ్యక్తం చేసింది.రాష్ట్ర ప్రభుత్వం తరపున మాజీ అటార్ని జనరల్ కెకె వేణుగోపాల్, శ్రీరామ్, నిరంజన్‌రెడ్డి వాదనలు విన్పించారు. రాజధాని ప్రాంత రైతుల తరపున సీనియర్ న్యాయవాది శ్యాందివాన్ వాధించారు. హైకోర్టు ఆదేశించిన ఆయా అంశాలపై స్టే విధించా లని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టును కోరారు.దానికి సుప్రీం కోర్టు నిరాకరిస్తూ కాలపరిమితికి సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులపై మాత్రమే స్టేఇచ్చింది. కేసు విచారణను సుప్రీం కోర్టు జనవరి 31కి వాయిదా వేసింది.



**ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రుణాల కింద రూ.200కోట్లుపైగా జమ**

**సకాలంలో చెల్లించిన రైతన్నలకు రూ.160.55 కోట్లు వడ్డీ రాయితీ**

**పంట నష్టపోయిన రైతులకు రూ.39.39 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ: సిఎం జగన్**

## రైతు సంక్షేమానికి
# 1.38 లక్షల కోట్లు

**విజయవాడ, నవంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి :** రైతన్నలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.రైతు ప్రయోజనాల కోసం గత మూడున్న ఏళ్ల తమ ప్రభుత్వంలో రూ.1,37,975.47 కోట్లును కేటాయించినట్లు సిఎం జగన్ వెల్లడించారు.2022 జూలై-అక్టోబరు మధ్య ఖరీఫ్‌లో కురిసన అధికవర్షాలకు,వరదలకు పంట నష్టపోయిన 45,998 మంది వ్యవసాయ, ఉద్యానవన రైతులకు రూ.39.39 కోట్లు ఇన్‌పుట్ సబ్సీడీని తరుణం(సీజన్)ముగియక ముందే ప్రభుత్వం కేటాయించింది. వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ సున్నావడ్డీ రుణాలను రబీ 20-21, ఖరీఫ్ 2021లో రుణాలు సకాలంలో చెల్లించిన 8,22,411 మంది రైతన్నలకు రూ.160.55కోట్లు వడ్డీ రాయితీ సోమ్ము ప్రభుత్వం కేటాయించింది.ఈ రెండింటి సంబంధించిన సుమారు రూ.200 కోట్లకు పైగా మొత్తాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలకు జమ సిఎం వైఎస్ జగన్ చేసారు. ఈ మొత్తానికిగాను భారీ చెక్కు నకళును ఆవిష్కరించారు.తన కార్యాలయం వేదిక సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ముందుగా ర్యాప్తంగా ఆయా జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో సిఎం జగన్ వీడియో కాన్పరెన్స్‌లో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటలు నష్టపోయిన 21.31లక్షల మంది రైతన్నలకు ఇన్‌పుడ్ సబ్సిడీ అక్షరాల రూ.1,824.78 కోట్లు అందించిందన్నారు.గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ.1,180 కోట్లుతో ఈ రోజు అందించిన రూ.160.55 కోట్లు కలిపి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 73.88లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.1,834.55 కోట్లు రైతులకు అందించామన్నారు.

రైతు మోమున చిరునవ్వులు విరిసితేనే రాష్ట్రం కళకళలాడుతుం దన్నారు. రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించే మరో శుభకా ర్యానికి శ్రీకారం చుట్టామన్నారు. రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో ఏ తరుణానికి ఆ తరుణాన్నే ప్రామాణికంగా తీసుకుంటు న్నామన్నారు. మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చూడుతున్నా మన్నారు. రైతులు ఇబ్బంది పడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంటు పడుతుందన్నారు. రాష్ట్రంలో 62శాతం జనభా వ్యవసాయం మీద ఆధారపడిజీవిస్తున్నారన్నారు. అటువంటిరైతు ఇబ్బంది ≫2

# 'మార్గదర్శికి' నోటీసులిస్తున్నాం

## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రామకృష్ణ



**విజయవాడ, నవంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో చిట్‌ఫండ్‌ల్లో అత్యధికం భాగం నిబంధలను విరుద్దంగానే నిర్వహిస్తున్నారని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రామకృష్ణ స్పష్టంచేసారు. ఇందుకు మార్గదర్శి చిట్‌ఫండ్స్ మినహా యింపు కాదన్నారు. ఈ సంస్థల్లో డబ్బుకు ఏ మేరకు భద్రత ఉందనే సందేహం ఉందన్నారు.మార్గదర్శి ఖాతాదారులకు డబ్బుకు భరోసా ఇవ్వగలిగే స్థితిలో ఉందో ఆలోచించాల్సి ఉంది. చిట్స్ నిర్వహణకు సంబంధించి స్పష్టమైన నిబంధన లున్నాయన్నారు.వాటిని అతిక్రమిస్తే నేరమవుతుందన్నారు.చిట్స్,లాటరీలు తదితర అంశాలకు సంబంధించి నిబంధనలను ఉల్లఘించడం చట్టాన్ని నిర్లక్ష్యం చేయడం అవుతుందన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తరువాత స్టాట్యూటరీ డాక్యుమెంట్లు ఫైల్ చేయలేదన్నారు. మార్గదర్శి ఆర్థిక ≫2

## వివేకా హాత్య కేసు బదలీపై రెండు రోజుల్లో స్పష్టత

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ వ్యవసాయశాఖ మంత్రి దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని పిటిషన్‌పై ఒకట్రెండు రోజుల్లో తీర్పు ఇవ్వను న్నట్లు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఆర్‌షా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు విషయంలో తమకు స్వరాష్ట్రంలో న్యాయం జరిగే అవకాశాలు లేకపో వడం, సాక్షులపు బెదిరించే అంశాలు ≫2

## కలెక్టరేట్‌లో మహిళ ఆత్మహత్యాయత్నం

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్ కార్పొరేటర్ తన స్థలం అమ్మేశాడని, ఎన్ని కార్యాలయాలు ఎన్ని రోజులు తిరిగినా న్యాయం జరగలేదని సోమవారం బాధిత మహిళ సత్తార్ మస్తానమ్మ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోబోయారు. విషయం తెలుసుకున్న నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరంరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు తిరుమలనాయుడు బాధితుల వద్దకు వెళ్లి వారితో చర్చించి డీఆర్‌వో నారాయణమ్మ వద్దకు తీసుకెళ్లి సమస్య వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మన స్థిరాస్తులు అలాగే ఉంటాయనుకోవడం భ్రమపడటమేనని, రైల్వేస్టేషన్‌లో బ్యాగులు గల్లంతయినట్లు స్థిరాస్తులు కూడా గల్లంతయిపోతున్నాయని ఆరోపించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని చాణిక్యపురిలో నివసించే మస్తానమ్మ వలస కూలీలుగా ఉంటూ నెల్లూరు 29వ డివిజన్‌లో 48 అంకణాలు స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. 17 సంవత్సరాల ముందు ఆ ≫2





సకాలంలో చెల్లింపు | ఉచితంగా ఇంటి వద్ద అంచనా | సులభంగా ఆర్‌సీ బదిలీ

ఇప్పుడే మీ కారును విక్రయించడానికి స్కాన్ చేయండి

సందేహాలు కోసం, 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.

*వాహనంపై నలుపు రంగు గ్లాస్ లైటింగ్ ప్రభావం వలన కనిపిస్తుంది. సృజనాత్మక దృశ్యీకరణ. నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి.

**ANANTAPUR:** SRI DURGA: 7799790295, 7799790297 **TIRUPATI:** BHARGAVI AUTO: 9502042345 **KURNOOL:** MSA MOTORS: 9703680426.

29-11Pg2exHMNWJQE:Layout 1 29/11/22 11:35 PM Page 1





గోవాలో జరిగిన ఇఫీ ముగింపు వేడుకల్లో సోమవారం కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ చేతులమీదుగా 'ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకుంటున్న చిరంజీవి

# జీవితాంతం సినీరంగంలోనే ఉంటా: చిరంజీవి

## ఇఫీ వేడుకల్లో 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్న మెగాస్టార్

**పనాజీ, నవంబరు 28:** గోవాలో జరిగిన 53వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ముగింపు వేడుకలో మెగాస్టార్ చిరంజీవి 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ..తాను ఈ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. గతంలో నిర్వహించిన చలన చిత్రోత్సవాల్లో ఒక్క దక్షిణాది నటుడి ఫోటో లేకపోవడంపై చాలా బాధపడ్డానన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఇఫీ, భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

'నేను ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించా. శివశంకర వరప్రసాద్ అనే నాకు..సినీ పరిశ్రమ చిరంజీవిగా మరో జన్మనిచ్చింది. చిత్ర పరిశ్రమలో 45 ఏళ్ల ప్రయాణం నాది. మధ్యలో ఓసారి రాజకీయాల్లోకి వెళ్లా..అప్పుడే సినిమా విలువ ఏంటో తెలిసింది..ఏ రంగంలో అయినా అవినీతి ఉండొచ్చు..చిత్రరంగంలో ఉండదు. ఇక్కడ టాలెంట్ ఒకటే ఉన్నతస్థాయికి తీసుకెళ్తుంది అని చిరంజీవి అన్నారు. తానీ స్థాయిలో ఉండటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులే కారణమని, వారి ప్రేమకు తాను దాసుడనన్నారు. కొన్నేళ్ల క్రితం జరిగిన చలన చిత్రోత్సవాల్లో ఒకదానికి వచ్చానని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. ఆ సందర్భంగా జరిగిన అవార్డు ఫంక్షన్‌లో దక్షిణాదికి చెందిన ఒక్క హీరో ఫోటో కూడా లేకపోవడం చూసి చాలా బాధపడ్డానన్నారు. ఇదొక ప్రత్యేక అవార్డు. ఈ క్షణం కోసం తాను దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్నానని చిరంజీవి అన్నారు. సినిమా ఎక్కడైనా తీయొచ్చు. కానీ, అది భారతీయ సినిమా అని గుర్తు పెట్టుకోవాలి. ఇప్పుడు ప్రాంతీయభేదాలుపోయి భారతీయ సినిమా అనే రోజు వచ్చింది. తనకు యువ హీరోలు పోటీ కాదని, తానే వాళ్లకు పోటీ అని, వాళ్లకు ఇక కష్టకాలమే అని చిరంజీవి నవ్వుతూ అన్నారు.

# నోటీసులిస్తున్నాం

≫ స్థితిపై అనుమానాలున్నా యన్నారు. ప్రతి చిట్ వివరాలు ఇస్తేనే వాస్తవం తెలుస్తుందన్నారు.ఒక చిట్‌కు సంబంధించిన డబ్బును ఇతర వ్యాపారాలకు వాడ కూడదని స్పష్టం చేసారు.అలా చేయగం ఆర్థిక నేరమవుతుందన్నారు.ఉషోదయ, ఉషాకిరణ్ సంస్థల్లో మార్గదర్శి పెట్టుబడులు పెట్టిందన్నారు.ఇందుకు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి.ఈ విషయంలో మార్గదర్శి ఖాతాదారులకు మోసగించిందన్నారు.ఈ విషయంలో సమాచారం అడిగితే మార్గదర్శి సహకరించడం లేదన్నారు.అంతేకాకుండా తప్పుడు ప్రచారాన్ని చేస్తోందన్నారు.తాము ఆ సంస్థ ప్రతినిధులను దుర్భాషలాడినట్లు ప్రచారం చేస్తోందన్నారు.చాలా రకాలుగా అక్రమాలకు పాల్పడినందున చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.వారం రోజుల్లో షోకాజ్ నోటీసులు ఇస్తామన్నారు.మార్గదర్శి అకౌంట్ల నిర్వహణ సక్రమంగా లేనందున స్పెషల్ ఆడిట్ చేయాలని ఆదేశించామన్నారు. ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశాలు ఇస్తామన్నారు. తెలంగాణా అధికారుల సహకారంతో హైదారాబాద్ సంస్థల్లో తనిఖీ చేస్తామన్నారు.మాకు ఏ సంస్థపైనా వివక్ష ఉండదన్నారు.2018లో కఫిల్ చిట్‌ఫండ్స్‌పై చర్యలు తీసుకున్నామన్నారు.2022 వరకు కపిల్ చిట్‌ఫండ్స్‌కు కొత్త చిట్‌కు అనుమతి లేదన్నారు.2018లో కుడా మార్గదర్శి బ్యాంక్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదని ఐజీ రామకృష్ణ తెలిపారు.ఇవాళ్టికి కుడా మార్గదర్శి సెకండ్ అకౌంట్ వివరాలు ఇవ్వలేదని ఐజి రామకృష్ణ తెలిపారు,ఈ చిట్ ఫండ్ కంపెనీనే కాదు,ఇతర చిట్ సంస్థల విషయంలోను తమ శాఖ పరిధిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తాము నిబంధనలను అధిగమిస్తున్నామనడంలో నిజంలేదన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# డాక్టర్ జవహార్‌రెడ్డి

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**విజయవాడ.నవంబరు28.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరిగి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి పదవి డాక్టర్ జవహర్‌రెడ్డికే ఖరారైంది.ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.దీంతో ప్రధాన మంత్రి ఎవ్వరనే అంశానికి తెరపడింది.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిలో ప్రస్తుతం కొనసాగుతున్న డాక్టర్ సమీర్‌శర్మకు ఎక్స్‌టేన్షన్‌పై కొనసాగుతున్నారు.ఆయన పదవి కాలంపొడిగింపు మాసాం తానికి ముగుస్తోంది.అయితే ప్రభుత్వం ఆయన పదవి కాలాన్ని పొడిగించాలని అభిప్రాయపడింది. అనారోగ్యకారణాలతో ఆయన అందుకు సుముఖత చూపలేదు.ఇటీవలే ఆయన హృదయ సంబంధ చికిత్స జరిగింది.ఆ తరువాతకూడా ఆయన విధి నిర్వాహణలో ఉంటూ కుడా స్పృహ తప్పె పరిస్థితులు సంభవించాయి.ఈ మధ్య సీఎస్ హోదాలో చివరిసారిగా సమీర్‌శర్మ తిరుపతి వెంకన్నను దర్శించుకున్నారు. ఆయన స్థానంలో యర్రా శ్రీలక్ష్మిని నియమించాలని ప్రభుత్వం తొలుత భావించింది. అనారోగ్య కారణాలు ఉన్నందున, ఆమెకుడా సీఎస్ బాధ్యతల నిర్వాహణకు అంగీకరించలేదు. ఈ క్రమంలో వైద్య ఆరోగ్యశాఖలోను, టిటిడిలోను, ఇతర ప్రభుత్వపరంగా కీలక బాధ్యతలు నిర్వహించి. ప్రస్తుతం సీఎంవో కీలకబాధ్య తను వ్యవహిస్తున్న డాక్టర్ జవహర్‌రెడ్డి అవుతారని ప్రచారం జరిగింది.అయితే ఆయన స్థానంలో గిరిధర్ అరుణిమేకు సీఎం అవకాశం కల్పించినట్లు బలీయమై కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే చివరి నిమిషాల్లో జవహర్‌రెడ్డికి ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు వస్తాయనన్నట్లుగా అవి విడుదలయ్యాయి..జవహర్‌రెడ్డితో సీఎం జగన్‌కు అత్యంత సాన్నిహిత్యం ఉంది.



సోమవారం న్యూఢిల్లీలో వివిధ శాఖలతో ప్రిబడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# ఆత్మహత్యాయత్నం

≫ స్థలాన్ని కొనుగోలు చేశారని, స్థలం వీళ్లదేనని ఎమ్మార్వో కూడా సర్టిఫికేట్ ఇచ్చి ఉన్నారని, అందులో కొంత భాగం ఆక్రమణకు గురైందని అన్నారు. 2019 నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి 15 సార్లు తిరిగారని, నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి 15 సార్లు తిరిగారని, అన్నింటికీ రసీదులు ఉన్నాయని వివరించారు. ఎవరు న్యాయం చేయకపోవడంతో తమ బిడ్డలతో కలిసి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధమైపోయారని బాధను వ్యక్తపరిచారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రక్షించాల్సిన వారే భక్షకులుగా మారిపోయారని, కష్టపడి సంపాదించుకున్న 48 అంకణాలు స్థలాన్ని ఆక్రమించి అక్కడ పెద్ద బిల్డింగ్‌లు కడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. వారి స్థలంలో ఉన్న చిన్న రేకులు ఇంటిని కూడా ధ్వంసం చేశారని, అధికారం శాశ్వతం అనుకుని ఒళ్లు తెలియకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ఒక దోమకాటుకే మన ప్రాణాలకు అపాయం ఉందని, అధికారాన్ని చూసుకుని విర్రవీగొద్దని హితవు పలికారు. పేదలపై ప్రతాపం చూపిస్తున్నారని అరాచకాలను సృష్టిస్తున్నారని ఇదంతా సరైన పద్ధతి కాదని, ఈ విషయంప కలెక్టరేట్‌తో చర్చిస్తామని అన్నారు. పేద మైనారిటీ మహిళ ఆత్మహత్య చేసుకునే స్థితికి ప్రభుత్వం తీసుకొచ్చిందని, అధికారులు పోలీసులు అందరూ కలిసి వారికి అన్యాయం చేశారని ఆరోపించారు. మస్తానమ్మకు న్యాయం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# రెండు రోజుల్లో స్పష్టత

≫ న్నందున మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు.ఈ కేసులో సోమవారం విచారణ జరిగింది.ముందుగా వచ్చిన సమాచారాన్ని అనుసరించి ఈ రోజు ఈ విషయంలో తీర్పు రావాల్సివుంది.అయితే తీరును ఒకటి లేదా రెండు రోజుల్లో వెల్లడిస్తామని సుప్రీం కోర్టు ధరా ్మసనం తెలిపింది.ఇదే సందర్భంలో ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీం కోర్టులో సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది.కేసు బదిలీ అంశంపై తగిన నిర్ణయం తీసుకున్న తరువాతనే బెయిల్ రద్దుపై విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ అంశానికి సంబంధించి కేసును డిసెంబరు2కి వాయిదా వేసింది.

### వారం - వర్జ్యం

**29-11-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ

షష్ఠి మ.03-30; శ్రవణం మ.01-28

వర్జ్యం సా.5-12 ల 06-41

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

# 1.38 లక్షల కోట్లు




రైతులకు పంటనష్టం, వడ్డీలేని రుణాల చెల్లింపు సంబంధిత చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

≫ పడితే మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రోడ్డున పడుతుందన్నారు. ఇది తెలిసి కుడా గతంలో రైతు సంక్షేమానికి ప్రయత్నించలేదన్నారు,తమ ప్రభుత్వం రైతుల కోసం ఆలోచించినట్లుగా ఏ ప్రభుత్వం ఆలోచించలేదన్నారు. ఇవాళ మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు.ఈ -క్రాప్‌ద్వారా పారదర్శకంగా సచివాలయాల్లో జాబితాను ప్రదర్శించి మరీ నమోదైన వాస్తవంగా బాధితులైన వారికి పంట నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు.ఈ క్రాప్‌డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా వేయడం జరిగిందన్నారు.పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సామాజిక తనిఖీని నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా రైతు భరోసా కేంద్రాల్లో లబ్దిదారుల జాబితాల ప్రదర్శన జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలోనే రైతులు తమ వివరాలు చూసుకొని పేర్లులేకపోతే ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు, పరిశీలనానంతరం పొరపాటు జరిగితే సరిదిద్దే కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఏ సీజన్ జరిగిన పంటనష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా క్రమం తప్పకుండా ఇన్‌పుట్ సబ్సిడీ నేరుగా రైతన్నల ఖాతాల్లోనే జమచేస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 21.1లక్షల మంది రైతన్నలకు అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1,834.78కోట్లు అని తెలపారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక వంటి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా సంస్కరణలను తీసుకుని వచ్చిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఏ ఒక్క రైతు వ్యవసాయంపై పెట్టుబడి నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ దిశలో రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందన్నారు.వ్యవసాయరంగంలో ఆర్బీకెలు కీలకంగా వున్నాయన్నారు. వీటిని కేంద్ర బిందువుగా చేసుకుంటూ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు జరుగుతాయన్నారు.,ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతాంగానికి అదే వ్యవసాయ తరుణంలో నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 39నెలల కాలంలో 52.38 మంది లక్షల రైతులకు రూ.25,971.33 కోట్లు మేరకు రైతు భరోసా లబ్ది, ఉచిత పంటల బీమా కింద 44,28లక్షల మందికి రూ.6,684.84 కోట్లు, ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన 2.34లక్షల మంది రైతులకు 1,834.78కోట్లు అందజేసామన్నారు. నేటి రూ.48,793.87 కోట్ల మేరకు ధాన్యం,7,156.00 కోట్లు మేరకు ఇతర పంటలను కొనుగోలు చేసామన్నారు.ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ కింద కింద రూ.27,800కోట్లు,ఆక్వారైతులకు విద్యుత్తు రాయితీ కింద రూ.2,647కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన ధాన్యం సేకరణ బకాయిలు రూ..960కోట్లు చెల్లించామన్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు రూ.384కోట్లు కేటాయించామన్నారు.శనగరైతులకు బోనస్‌గా రూ.300కోట్లు కేటాయించామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ పథకాల కింద రైతన్నలకు జగనన్న ప్రభుత్వం అందించిన సాయం రూ.61.400.28కోట్లు కేటాయించామన్నారు.విత్తనాల సబ్సిడి కింద రూ.383కోట్లు బకాయిలను చెల్లించామన్నారు. విత్తనం నుంచి అమ్మకం వరకు రైతలకు తోడుగా ఉంటున్నామన్నారు. గ్రామాల్లో గిడ్డంగులు, ప్రాథమిక ప్రోసెసింగ్ సెంటర్లు, జనతా బజార్లు. నియోజకవర్గ స్థాయిలో సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ ఏడాదిలో పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉచిత విద్యుత్తు శాశ్వత ప్రాతిపదికన ఇవ్వడానికి 10వేల మెగా వాట్ల ప్రాజెక్టు టెండర్లు పిలిచినట్లు తెలిపారు.వ్యవసాయం రాష్ట్రానికి కీలక ఆర్థిక వనరుగా ఉందన్నారు.తదనుగుణంగా ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే లక్ష్యంతోనే ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు,రైతులు క్షేమంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వఉద్దేశమన్నారు.ఆ దిశలోనే రైతులకు వ్యవసాయరంగంలో యాంత్రీకరణ దిశలో వినియోగించే పరికరాలను సైతం రాయితీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు.అంతేకాకుండా రైతు బజారుల్లోను వీటిని వ్యవసాయ అవసరాలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు, సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధికి రూ.13.58లక్షలకు ప్రయోజనం జరిగే విధంగా రూ. 1,264.24 కోట్లు కేటాయించామన్నారు.ఆయిల్‌ఫామ్‌రైతులు 0.32 లక్షల మందికి రూ.85.47 కోట్లు, వైఎస్సార్ యంత్రసేవ కింద రూ.1,023కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల నిధికింద రూ.2000కోట్లు,పంటల ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3000కోట్లు కేటాయించినట్లు తెలిపారు.రైతు భరోసా కేంద్రాల ద్వాం రైతులకు విత్తనం దగ్గర నుంచి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు ప్రభుత్వం సహకరిస్తోందని స్పష్టం చేసారు.వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి, ఏపీ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి,సీఎస్ డాక్టర్ సమీర్‌శర్మ వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య,ఉద్యానం,పట్టుశాఖ కమీషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్,వ్యవసాయశాఖ కమీషనర్ పి.హరికిరణ్, రెవెన్యూశాఖ ఎక్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృషభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు స్థాన చలనం.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. శుభ వార్తలు వింటారు.

**తుల:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. విశేష వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** ఉద్యోగులకు స్థాన చలనం అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరకాల కోరిక తీరుతుంది. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** కుటుంబ ఖర్చులు అధికం. దేవాలయాలు సందర్శిస్తారు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.63కోట్లు

మరణాలు-66.37 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 291

మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 2

మృతులు -0

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:28/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 739982
2nd Prize Rs.7000/- 21013
3rd Prize Rs.3500/-
13527 15688 54152 56077 62647
71916 82324 85019 85186 86621
4th Prize Rs.200/-
0598 1819 2426 2507 2584 3893 4322
7281 7521 7671
5th Prize Rs.100/-
0663 1183 1920 4904 5772 6034 6461
7744 7998 8152
6th Prize Rs.50/-
0032 1536 3473 5260 6494 7662 9179
0133 1597 3477 5285 6559 7672 9298
0277 1708 3636 5313 6594 7721 9312
0421 1760 3712 5540 6724 7836 9353
0433 1890 3724 5614 6815 7852 9364
0592 1903 3908 5673 6879 7926 9519
0629 2218 4125 5906 6901 8036 9580
0681 2602 4191 6025 7002 8123 9602
0861 2842 4563 6038 7031 8442 9719
1155 2940 4603 6054 7132 8472 9805
1282 2959 4783 6181 7317 8479
1403 2971 4959 6244 7399 8506
1425 3014 5042 6304 7427 8577
1483 3262 5063 6307 7518 8789
1494 3312 5201 6462 7554 8836

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 249395
2nd Prize Rs.7000/- 42472
3rd Prize Rs.3500/-
01678 02653 07103 08397 36301
56809 63942 79657 88643 95880
4th Prize Rs.200/-
0788 3535 5332 5447 5487 6914 7762
8120 9089 9694
5th Prize Rs.100/-
0554 0711 0782 1954 2835 3412 4245
5475 7718 9678
6th Prize Rs.50/-
0046 2131 3609 4969 6344 7912 8806
0215 2139 3706 5108 6531 7914 8853
0263 2145 3792 5271 6539 7935 8877
0508 2256 3822 5301 6579 7964 9147
0542 2313 3954 5309 6734 7980 9405
0577 2587 4134 5495 6994 8104 9409
0589 2609 4158 5610 7037 8126 9424
0858 2906 4205 5671 7136 8135 9719
0962 2953 4259 5804 7176 8164 9781
1047 3176 4287 5820 7439 8186 9984
1585 3204 4334 5822 7497 8318
1698 3420 4452 5925 7585 8354
1741 3480 4500 6009 7651 8398
1756 3483 4760 6019 7692 8514
2007 3549 4812 6071 7853 8569

**ROSA DEER ROYAL MONDAY**
DrawDate on:28/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 926587
2nd Prize Rs.7000/- 46263
3rd Prize Rs.3500/-
09404 12520 28958 37185 45324
56881 67633 76015 91068 96912
4th Prize Rs.200/-
0925 2191 3958 4770 7001 7421 7625
8232 8971 9400
5th Prize Rs.100/-
0491 1996 2077 6225 6896 7010 7251
7265 8334 9575
6th Prize Rs.50/-
0031 1365 2900 3989 5622 7440 9348
0051 1601 2948 4001 5764 7593 9373
0052 1633 2997 4100 5780 7688 9402
0121 1639 3143 4246 5819 7839 9560
0356 1780 3147 4360 5869 7842 9606
0506 1782 3164 4489 5934 8138 9734
0582 1864 3203 4689 6009 8139 9846
0678 1998 3312 4698 6049 8624 9862
0939 2030 3328 4709 6176 8625 9893
1003 2179 3354 4760 6290 8633 9998
1048 2253 3409 5018 6455 8715
1094 2261 3631 5098 6612 8899
1115 2481 3644 5287 6978 8961
1164 2722 3669 5415 7162 9113
1181 2802 3919 5505 7258 9294

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 529826
2nd Prize Rs.7000/- 70314
3rd Prize Rs.3500/-
03116 11122 14770 20626 25642
42360 77972 82889 96649 98565
4th Prize Rs.200/-
1760 1782 1878 1916 2619 5640 6326
7719 8658 9868
5th Prize Rs.100/-
1912 2513 2999 4407 5275 5505 7439
8880 9401 9693
6th Prize Rs.50/-
0035 1397 3451 4619 6543 8091 9305
0142 1419 3490 4710 6569 8398 9314
0188 1677 3505 4804 6730 8545 9402
0230 1779 3513 4990 6837 8607 9423
0651 1858 3556 5131 6903 8674 9466
0750 2258 3629 5133 7171 8700 9469
0873 2303 3791 5308 7197 8995 9553
0883 2462 3954 5334 7791 9092 9920
1071 2718 4082 5361 7837 9106 9955
1139 2939 4141 5449 7850 9133 9973
1229 3087 4193 5460 7923 9175
1288 3190 4318 5593 7974 9220
1303 3195 4544 5910 8008 9272
1358 3273 4575 6292 8043 9296
1377 3415 4576 6322 8066 9297

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:28/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 457638
2nd Prize Rs.7000/- 50275
3rd Prize Rs.3500/-
00354 18393 20222 31003 57412
68122 75954 81314 85164 94784
4th Prize Rs.200/-
0038 0197 0327 1981 2084 4264 4651
5673 8927 9169
5th Prize Rs.100/-
2425 3220 4909 5794 7859 8375 8432
8821 8885 9217
6th Prize Rs.50/-
0013 1006 2742 4587 5806 7349 8706
0119 1219 3023 4648 5907 7370 8795
0172 1232 3314 4669 6139 7426 9246
0180 1351 3448 4678 6333 7447 9496
0184 1797 3682 4827 6444 7474 9510
0247 1921 3798 4846 6472 7654 9529
0298 2029 3846 4937 6490 7757 9678
0535 2091 4048 5218 6552 7870 9841
0689 2109 4106 5227 6726 7896 9904
0727 2119 4134 5269 6776 8034 9946
0757 2258 4177 5304 6920 8251
0820 2378 4269 5306 6971 8490
0830 2397 4343 5447 7012 8615
0904 2573 4429 5448 7153 8691
0907 2691 4496 5564 7198 8693

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 243154
2nd Prize Rs.7000/- 59521
3rd Prize Rs.3500/-
14015 26616 28712 29426 39408
44152 51729 69154 83122 98067
4th Prize Rs.200/-
0020 0623 1083 2275 5734 5878 6039
7281 8863 9150
5th Prize Rs.100/-
2200 2767 4583 4685 5671 6078 7892
8109 9537 9806
6th Prize Rs.50/-
0040 1791 3127 5124 6481 7437 9122
0061 1864 3324 5217 6521 7506 9232
0110 1925 3874 5245 6638 7633 9446
0257 2010 3945 5287 6640 7674 9493
0277 2171 3976 5305 6740 7815 9550
0456 2186 3985 5447 6808 7828 9732
0499 2201 4043 5463 6859 8035 9811
0540 2211 4302 5556 6938 8118 9837
0815 2336 4340 5794 6986 8213 9896
0971 2383 4513 5903 7035 8262 9963
1026 2500 4672 6158 7081 8274
1066 2740 4748 6175 7124 8346
1429 2756 4777 6231 7148 8523
1497 3042 4949 6349 7272 8577
1656 3091 5055 6423 7356 8580

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:28/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 329733
2nd Prize Rs.7000/- 86069
3rd Prize Rs.3500/-
08821 15653 25996 30161 40238
55159 57362 93587 98947 99593
4th Prize Rs.200/-
1308 1329 3392 3974 4516 5546 5903
6479 7968 8565
5th Prize Rs.100/-
0604 1952 3515 3837 4407 4896 6743
9328 9877 9953
6th Prize Rs.50/-
0021 1832 3192 4944 6225 7668 9002
0054 2037 3436 5232 6305 7943 9057
0311 2133 3458 5265 6415 8026 9123
0460 2457 3491 5327 6457 8104 9223
0541 2478 3495 5340 6512 8163 9258
0664 2504 3553 5390 6684 8197 9436
0849 2545 3647 5397 6787 8259 9582
0994 2591 3710 5452 6801 8270 9584
1025 2592 3866 5492 7026 8416 9604
1041 2659 4013 5666 7042 8458 9655
1195 2719 4246 5684 7080 8494
1235 2890 4583 5832 7287 8606
1258 2894 4621 5912 7329 8813
1345 3017 4659 6100 7352 8858
1824 3127 4780 6123 7360 8938

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 744756
2nd Prize Rs.7000/- 89272
3rd Prize Rs.3500/-
04781 25027 28571 62351 68932
79817 81952 82825 88051 94494
4th Prize Rs.200/-
0992 1430 3706 4315 4548 5673 6063
7266 7840 8857
5th Prize Rs.100/-
1911 4287 5452 5540 6060 6111 6622
7063 7844 9643
6th Prize Rs.50/-
0026 1543 3257 4330 5537 7083 9092
0051 1577 3402 4434 5901 7151 9137
0239 1582 3499 4629 5980 7163 9226
0246 2058 3507 4677 6057 7205 9252
0330 2159 3551 4908 6106 7239 9279
0369 2191 3583 4920 6110 7310 9315
0568 2194 3595 4980 6126 7315 9679
0642 2218 3691 5033 6271 7349 9933
0702 2295 3696 5042 6283 7391 9945
0809 2333 3826 5183 6378 7426 9969
1005 2486 3839 5240 6569 7680
1089 2555 3954 5241 6580 7785
1142 2624 3995 5252 6724 7828
1276 2902 4270 5377 6736 8418
1481 3103 4297 5434 7014 8908

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:28/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 643846
2nd Prize Rs.7000/- 32399
3rd Prize Rs.3500/-
15192 21181 34350 35787 46460
54855 62641 76104 82240 93163
4th Prize Rs.200/-
0342 1042 2682 2802 3127 4478 6295
7565 8908 8971
5th Prize Rs.100/-
0378 1328 1928 3380 3539 3577 3590
5547 5693 6394
6th Prize Rs.50/-
0082 1670 3244 4394 5773 7060 8958
0101 1689 3368 4413 5911 7284 9033
0117 1791 3459 4483 6067 7336 9054
0348 1795 3593 4524 6107 7389 9266
0380 1834 3615 4652 6145 7393 9372
0446 1992 3621 4703 6169 7731 9539
0557 2200 3724 4846 6255 7929 9549
0832 2343 3988 4967 6314 8005 9578
0876 2347 4102 4981 6508 8006 9762
0900 2354 4123 5014 6525 8472 9900
0949 2367 4321 5151 6654 8594
0966 2829 4335 5156 6735 8812
1011 2885 4340 5572 6759 8822
1476 2887 4349 5715 6813 8860
1635 3089 4356 5718 7053 8915

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 837542
2nd Prize Rs.7000/- 47878
3rd Prize Rs.3500/-
05456 07362 21035 31408 31735
45655 71552 78680 82167 95801
4th Prize Rs.200/-
0770 2130 3900 4751 5702 7546 8333
8346 8839 9683
5th Prize Rs.100/-
0168 0223 2054 3207 6583 6692 6891
8669 9775 9832
6th Prize Rs.50/-
0015 1444 3015 4550 6755 8094 9037
0068 1727 3088 4792 6778 8181 9059
0072 1731 3152 4968 6832 8215 9275
0246 1905 3276 5075 6973 8252 9300
0533 2068 3284 5143 7005 8308 9364
0583 2135 3335 5175 7168 8345 9554
0623 2145 3508 5268 7231 8467 9565
0954 2216 3675 5404 7416 8494 9654
0959 2230 3848 5435 7522 8543 9752
1029 2308 3920 5453 7533 8553 9813
1116 2622 4185 5740 7598 8560
1170 2706 4237 5881 7769 8712
1228 2742 4280 6484 7856 8850
1279 2792 4339 6676 7996 8994
1299 2948 4343 6744 8011 9028

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:28/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 321304
2nd Prize Rs.7000/- 65145
3rd Prize Rs.3500/-
19264 21704 32504 43479 54356
65565 76193 76706 87277 98632
4th Prize Rs.200/-
0822 1965 4398 4841 5039 6098 6615
7658 9134 9920
5th Prize Rs.100/-
0000 0261 0852 1114 2043 3801 4992
5176 8572 9929
6th Prize Rs.50/-
0026 1372 2876 4802 6483 7452 8876
0042 1601 2904 4999 6547 7565 8884
0204 1696 3046 5036 6686 7749 8914
0477 1751 3179 5411 6688 7884 9069
0621 1768 3268 5506 6698 7918 9402
0629 1889 3276 5537 6741 7973 9431
0737 1901 3611 5554 6783 8044 9473
0763 2005 3761 6014 6815 8105 9625
0771 2084 3799 6035 6821 8322 9656
1028 2457 3923 6150 6838 8337 9691
1038 2528 4073 6183 6971 8435
1165 2542 4322 6300 7063 8488
1226 2543 4417 6326 7110 8489
1229 2737 4621 6369 7320 8586
1254 2811 4801 6457 7446 8790

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 386589
2nd Prize Rs.7000/- 75713
3rd Prize Rs.3500/-
18342 29829 31918 42499 53417
64153 75334 86147 97318 97899
4th Prize Rs.200/-
0444 1014 2958 3358 6027 6488 7469
8585 9185 9851
5th Prize Rs.100/-
0811 2307 2709 3395 3424 6541 6684
9396 9457 9874
6th Prize Rs.50/-
0028 1363 2927 4292 6252 8360 9247
0134 1439 2950 4343 6439 8377 9254
0155 1458 2964 4422 6471 8482 9595
0275 1559 3007 4750 6564 8498 9664
0395 1643 3093 4761 6656 8534 9673
0596 1660 3263 5081 6657 8562 9713
0671 1841 3366 5278 7019 8616 9736
0682 1986 3588 5353 7169 8687 9879
0710 2005 3694 5489 7261 8725 9920
0800 2058 3843 5637 7335 8787 9949
0813 2175 4078 5750 7370 8790
0902 2376 4097 5777 7445 8837
0995 2404 4216 5832 7623 8872
1212 2605 4217 6087 7779 9016
1298 2847 4224 6106 7914 9142

30-11Pg4 :Layout 1 30/11/22 10:57 PM Page 1



వార్త

రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలు ఉండవు.

–జాన్ లాసెటర్

–జలగం వెంగళరావు

# కాలుష్యమేఘాలు!

కాలుష్యనివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. నగరాల పరిస్థితి రోజురోజుకు మరింత దారుణంగా తయారవుతున్నది. వాయు, నీటికాలుష్యం నగర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజు రోజుకు గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడం సమస్యను మరింత జటిలం చేస్తున్నది. ఇక మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నం చేస్తున్నా మరొకపక్క కొత్తకొత్తవి పుట్టుకు వస్తూనే ఉన్నాయి. స్వచ్ఛభారత్ పేరుతో కేంద్రం దేశంలో పరిశుభ్రతను ఒక ఉద్యమంలా చేపడుతున్నాసాక్షాత్తు దేశరాజధాని ఢిల్లీతోపాటు ఇరవై రెండు నగరాలు మురికి వాడల జాబితాలో చేరడం దురదృష్టకరం. ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిన ముప్పైకాలుష్య పీడిత నగరాలలో ఇరవైరెండు భారతదేశంలోనే ఉన్నాయి. అత్యంత కాలుష్యపీడిత రాజధాని నగరంగా ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్టు–2020 పేరిట ఒక సంస్థ రూపొందించిన ఆ నివేదిక గతంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలై విస్తుపోయే విషయాలు వెల్లడించింది. ఢిల్లీ వాయుకాలుష్యం రానురాను పెరిగిపోతున్నదనే విషయాన్ని స్పష్టం చేసింది. ఢిల్లీ వాయువు నాణ్యత 2019 కంటే ఆ మరుసటి యేడాది 15 శాతం పెరిగింది. దేశంలో ఆరుమెట్రో నగరాలు ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్‌లలో జరిపిన సర్వేలలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. నీటి, గాలి నాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం పరిమితికి మించి తీవ్రస్థాయిలో ఉన్నట్లుగా బయటపడింది. ఇంకొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతో పాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. ఇక వాహనకాలుష్య పరిస్థితి పరిమితులు దాటిపోయింది. హైదరాబాద్ నగర శివారులోని పరిశ్రమలు,గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఆపు లేకుండాపోతున్నది. దాదాపు నాలుగైదు దశాబ్దాలుగా కొనసాగుతున్న మూసీ ప్రక్షాళన ఇంకా ఒక కొలిక్కిరాలేదు. ఇప్పటికీ కొన్ని పరిశ్రమలు మూసీలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్య కాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టు పక్కల ప్రాంతాల వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక హైదరాబాద్ నగరమే కాదు దేశంలోని అనేక నగరాల్లో వాహన కాలుష్యం అదుపుతప్పుతున్నది. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. ఎప్పటికప్పుడు చట్టాలు మారుస్తున్నా, జరిమానాలు విధిస్తున్నా వాహన కాలుష్యం మాత్రం అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నది. వాస్తవంగా 1993లో మొదటిసారిగా వాహన కాలుష్య నియంత్రణకు కాలుష్య నియంత్రణ మండలి ఎసిబిని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అధికారుల మీద అధికారులను నియమిస్తున్నా, నిబంధనలను రూపొందిస్తున్నా, మార్పులు చేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్ముధూళి పెరిగిపోతున్నది. వాహనాల సంఖ్య పెరిగే కొద్దీపర్యావరణం అంతా కలుషితమైపోతున్నది. పెట్రోలు లాంటిఇంధనాలలో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచిపోషిస్తున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న వాయుకాలుష్యంతో పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులబారిన పడుతున్నారు. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం తీవ్రసమస్యగా తయారవుతున్నది. వాయుకాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపు తొంభైలక్షల వరకు అర్థాంతర మరణాలు సంభవిస్తున్నట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలకు ఈ కాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంది. అంతకుముందు ఒక విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో భారత్ 132 దేశాలకంటే అట్టడుగునున్నట్లు బయటపడింది. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికంటే ఐదురెట్లు అధికంగా ఉంది. శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేకవ్యాధులకు కారణమవుతున్నది. ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు వెల్లడయింది. అయిదేళ్ల లోపు బాలబాలి కల్లో పధ్నాలుగుశాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్నారు. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు, పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌కు మూలం అవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి జరగాలి.

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు. పాలకులు మంచివారైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.



చాణక్యుడు

# పటిష్టమైన ఎన్నికల సంస్కరణలే శరణ్యం

**భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజి యం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడా నికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో.**



డాక్టర్ తిరునవారి శేషు

భారతదేశం లాంటి ఒక అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికలను నియంత్రించడానికి రాజ్యాంగబద్ధమైన ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ని ఏర్పాటు చేసినవారు 324 ఆర్టికల్ ద్వారా 1950లో ఏర్పాటైన భారత ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు 17 పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలను రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు అనేక ఇతర ఎన్నికలను నిర్వహించింది. 1952 నుండి ఇప్పటివరకు భారత ఎన్నికల కమిషన్‌కి 25మంది ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించారు. 1989 వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఎన్నికల కమిషన్ తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్‌తోపాటు మరో ఇద్దరు కమిషనర్లను నియమిస్తున్నారు. 72 సంవత్సరాల భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్‌పైన ఎన్నికల ప్రధాన కమిషనర్లపైన అనేక రకాల ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఎన్నికలను పారదర్శకంగా నిబంధనల మేరకు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమవుతుందని అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుని ఎన్నికల తేదీలను నిర్ణయిస్తుందనే ప్రధానమైన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఎదుర్కొంటుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు తమకి అనుకూలంగా వ్యవహరించే అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్‌కి కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థను ఏర్పాటు చేయాలనే పిటిషన్‌పైన కెఎం జోసెఫ్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులుగల సుప్రీంధర్మాసనంలో వాదనలు జరుగుతున్న సందర్భంలోనే ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌నీ నియమించడం ఆ నియామకంపై సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడంతో మరోసారి ఎన్నికల కమిషనర్ల నియామకంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన సంస్థలు పారదర్శకంగా ప్రభుత్వాల ఒత్తిడికి లోనుకాకుండా నిష్పక్షపాతంగా స్వయం ప్రతిపత్తితో పనిచేసినప్పుడే ఆయా సంస్థల గౌరవం పెరుగుతుంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఆర్థికసంఘం ఎన్నికల కమిషన్ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అంతరాష్ట్ర మండలి మహిళా కమిషన్‌సుప్రీంకోర్టు లాంటి సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కనుసన్నలలో వారి ప్రయోజనాలు కాపాడటానికి పనిచేస్తున్నాయనే ఆరోపణలు గతంలో అనేక సందర్భాలలో వస్తూనే ఉన్నాయి. రాజ్యాంగబద్ధమైన ఈ సంస్థలు నిష్పక్షపాతంగా రాజ్యాంగం కల్పించిన అధికారంతో పని చేసినప్పుడు సమాఖ్యస్ఫూర్తికి ప్రమాదం ఏర్పడదు. అలాగే ఆయా సంస్థలు ఔన్నత్యం ఇనుమడిస్తుంది. ప్రజాస్వామిక దేశాలలో ఎన్నికల ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడతాయి. కాబట్టి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలు ఏవిధమైన ఆరోపణలకి తావు లేకుండా ఎన్నికలు నిర్వహించడమే కాదు నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. పార్టీల ప్రభావాలకు దూరంగా పనిచేసినప్పుడే బహుళ పార్టీ వ్యవస్థ ఉన్న మనలాంటి దేశంలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించబడతాయి. భారత ఎన్నికల కమిషన్‌కి 10వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరించిన టిఎన్ శేషన్ ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంలోనూ ఎన్నికలకమిషన్‌కి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తీసుకురావడంలోనూ తనదైన ముద్రవేశారు అనే చెప్పాలి. మూడు దశాబ్దాలక్రితం ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా తాను తీసుకొచ్చిన



అనేక ఎన్నికల సంస్కరణలు రాజకీయ పార్టీలలో రాజకీయ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి అనటంలో అతిశయోక్తి లేదు. ఓటర్ ఐడికార్డు అనుమతి లేకుండా గోడలపై రాయడం, మైకులు వాడటంపై నిషేధం. ఎన్నికలలో ఖర్చుకి పరిమితి విధించడం మతపరమైన ప్రదేశాలలో, విద్యాసంస్థలలో ఎన్నికల ప్రచారంపై నిషేధం సంస్థాగత ఎన్నికలు నిర్వహించని పార్టీల గుర్తింపు రద్దు లాంటి సంస్కరణలు భారతదేశ ఎన్నికల విధానంలో కొంత మేరకు ప్రక్షాళన జరిగిందనే చెప్పాలి. భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో టిఎన్ శేషన్ తీసుకువచ్చినా సంస్కరణలు తన తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించిన ఎంఎస్‌గిల్ జేఎం లింగ్డో టిఎస్ కృష్ణమూర్తిలు కూడా అమలు చేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రధాన కమిషనర్, కమిషనర్ల నియామక ప్రక్రియపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఎన్నికల కమిషన్‌కి శేషన్ లాంటి ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ కావాలని వ్యాఖ్యానించిందంటే ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా టిఎన్ శేషన్ ఎంత సమర్థవంతంగా నిజాయితీగా పనిచేశారో అర్థంచేసుకోవచ్చు. దరిదాపు80 కోట్లకుపైగా ఓటర్లు ఉన్న భారతదేశం లాంటిఅతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ అంత తేలికైనవిషయం కాదు. ఎన్నికలను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ మరిన్ని కఠినమైన సంస్కరణలు తీసుకురావలసిన అవసరం ఉందనే భావనవ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఓటర్ల నమోదులో జరుగుతున్న అవకతవకలు ఎన్నికల సమయంలో పార్టీలు అభ్యర్థులు నిబంధనలను అతిక్రమించి పెడుతున్న ఖర్చుని ఓటర్లకి పంచుతున్న మద్యం, డబ్బులను నియంత్రించడంలో ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రూపాలలో పెడుతున్న ప్రలోభాలను అసాధ్యమైన హామీలను ఇవ్వడం లాంటి విషయాలలో కేంద్ర ఎన్నికల సంఘం మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఒక పార్టీ ఐదువేల రూపాయలు, మరొకపార్టీ నాలుగువేల రూపాయలు ఓటర్లకు పంచిందని పార్టీలు ఇచ్చిన డబ్బులు తీసుకున్నామని ప్రచార మాధ్యమాల సాక్షిగా ప్రజలు చెపుతున్నా ఆ పార్టీలపై చర్యలు చేపట్టలేని ఆచేతన స్థితిలో ఎన్నికల కమిషన్ ఉండిపోయిందనే భావన సామాన్య ప్రజలలో కలుగుతుంది. కాబట్టి ప్రస్తుతం ఉన్న నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పౌర సమాజం ఆశిస్తున్న విధంగా ఎన్నికల సమయంలో పార్టీలు, అభ్యర్థులు ఇస్తున్న హామీలను ప్రలోభాలను నియంత్రించడానికి కొత్త సంస్కరణలు తీసుకురావడానికి ఎన్నికల కమిషన్ కమిషనర్లు స్వతంత్రంగా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి. దేశంలో తరచూ ఎన్నికలు జరగడం వలన ఎన్నికల నిర్వహణప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల విధానాన్ని ప్రతిపాదిస్తుంది. అయితే ఈ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణ సంస్కరణలను తీసుకొచ్చే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పారదర్శకంగా పనిచేయాలన్నా, నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నా సుప్రీంకోర్టు భావిస్తున్నట్లుగా కమిషనర్ల ఎంపిక విధానంలో మార్పులు చేయాల్సిన అవసరంఉంది. రాయ్ బరేలి లోక్‌సభ స్థానంలో ఇందిరాగాంధీపై పోటీ చేసి ఓడిపోయిన రాజ్ నారాయణ ఇందిరాగాంధీ ఓటర్లను ప్రలోభపెట్టి గెలిచింది కాబట్టి తన ఎన్నికను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టుకి వెళ్లిన సందర్భంలో అలహాబాద్ హైకోర్టు అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఎన్నికను రద్దుచేస్తూ రాజ్ నారాయణ గెలిచినట్టుగా తీర్పునివ్వడంతోపాటు ఇందిరాగాంధీ ఆరు సంవత్సరాల పాటు ఏ ఎన్నికలలో పోటీ చేయరాదని తీర్పుని ఇవ్వడం జరిగింది. ఇప్పుడు సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా అదే ప్రశ్నను లేవనెత్తుతుంది. ప్రధానమంత్రితో ఎన్నికల కమిషన్ తలపడే సందర్భం వస్తే ప్రధానిపై ఆరోపణలు వస్తే ప్రధాన ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోగలరా? భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో. ●

# అమెరికాతో పోటీపడుతున్న ఉత్తర కొరియా

**కనుమ ఎల్లారెడ్డి**

ఉత్తర కొరియా ఇది గతంలో రష్యా ఆధీనంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9న కమ్యూనిస్ట్ రాజ్యాంగా గుర్తింపు పొందింది. విశ్వంలోనే అన్నీ రాజ్యాల కన్నా ఇటీవల ఉత్తరకొరియా అణుపరీక్షలు అన్ని దేశాలను కలవరపెడుతున్నాయి. అయితే అమెరికా ఎటువంటి కలవరపాటుకు గురికాలేదు. కాదు కూడా. ఎన్నో మార్లు ఉత్తర కొరియాను అణువిషయంలో ప్రశ్నించిన సరైన సమాధానం ఇవ్వని పరిస్థితి. అంటే ఒక దేశం అదుపు ఆజ్ఞలలో ఉండడం అనే ధోరణి కానవస్తోంది. ఇక్కడ అమెరికా తలచుకుంటే ఉత్తర కొరియాను ఉఫ్ మని ఊదిపారేస్తుంది. కానీ యుద్ధం, బెదిరింపులు మా లక్ష్యం కాదు అనే మిషతో అమెరికా ఉంది. ఉత్తర కొరియా కంటే భయంకరమైన సామర్థ్యం ఉన్న క్షిపణులు, అణుబాంబులు అగ్రరాజ్యం సొంతం. ఉట్టి బాహాట ప్రకటనలు ఆదేశం చేయదు. ఉత్తరకొరియా శక్తివంతమైన హ్వాసాంగ్–17 పరీక్ష విజయవంతం అయిందని చంకలు గుద్దుకుంటోంది. దానిని మించిన క్షిపణులు అమెరికా వద్ద ఉన్నాయి. అందుకే అమెరికా వేచి చూస్తోంది. ఇలాగే రెచ్చిపోతే మాత్రం ఉత్తరకొరియా తీవ్రంగా దెబ్బతినవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి రాకూడదని అమెరికా నిర్ణయం ఉత్తర కొరియాను ఒక చూపు చూడాలంటే అమెరికాకు ఎంతో సమయం, కాలం పట్టదు. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవల్ల పరిస్థితులు దారుణంగా తయారైనాయి. రేపు ఉత్తరకొరియా దండెత్తితే ప్రపంచమే అతలాకుతలం అవుతుంది. అందుకే అమెరికా, ఉత్తరకొరియా పట్ల సంయమనంతో వ్యవహరిస్తోంది. అది తెలియక ఉత్తరకొరియా అనేక బాలిస్టిక్ క్షిపణులు పరీక్షలు జరిపి అవి విజయవంతం అయితే మాకు ఎదురులేదు అని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి ఈ ప్రకటనలు చేశారు. ఉత్తర కొరియా వెనుక చైనా హస్తం కూడా ఉన్నట్లు దౌత్యకమవుతోంది. ఇది కాదనలేని సత్యం.



చైనా, ఉత్తరకొరియాను బాగా ప్రోత్సహించడం చేస్తోంది. అందుకు ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది. ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఉండాలంటే 'యావ' ఉత్తరకొరియాకు ఎక్కువగా ఉన్నట్లు ఉంది. ఉత్తరకొరియా ఏ దేశానికి భయపడని రీతిలో ఆ దేశ శాస్త్రవేత్తలు ఐ.సి.బి.యం క్షిపణి ప్రయోగం అనగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. భూమి ఆధారిత అణు సాయుధ క్షిపణి దాదాపు 5,600కి.మీ పరిధికలిగి ఉంది. ఇది చూసుకునే ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది. ప్రస్తుతం విశ్వంలో ఈ క్షిపణులు ఉండేది రష్యా, చైనాలకు మాత్రమేఉన్నాయి. కాకపోతే ఈ క్షిపణి అమెరికాపై ప్రయోగించే సాహసం ఉత్తరకొరియా చేయకపోవచ్చు. ఒకవేళ చేసినా తదనంతర పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఇది చరిత్ర చెప్పేసత్యం. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికాలోని పెరల్ హార్బర్‌ను నాశనం చేసిన జపాన్ తదుపరి ఏమైందో అందరికి తెలిసిందే. హిరోషిమా, నాగసాకి భస్మీపటలం అయిపోయాయి. అందుకు ఉత్తరకొరియా జంకవచ్చు. మంచి సామర్థ్యం ఉన్న బాలిస్టిక్ క్షిపణిని తయారు చేసిన తమ దేశ శాస్త్రవేత్తలకు పదోన్నతులు ఇవ్వడం, వారి వేతనాలు పెంచడం అనేది ఆ దేశ స్థాయిని బట్టి ఉంటుంది. మంచిదే దేశ రక్షణకు, దేశ సార్వభౌమత్వం, దేశ గౌరవం కాపాడుకోవాలనే ఉత్తర కొరియా ఉండవచ్చు. ఈ దిశలో ఒక బలమైన దృఢమైన సైన్యం తయారు చేస్తున్నాం అని కిమ్ చెప్పడం గమనార్హం. ఇక అగ్రరాజ్యం మాపై కన్నెత్తి కూడా చూడదు అని ఉత్తర కొరియా తెలిపింది. ఉత్తరకొరియా, చైనా ఏరకమైన, ఎన్ని అణు పరీక్షలు జరిపినా అగ్రదేశం తొణకదు. మీరు చెప్పి చేస్తుంటే అది వేచి చూసి దెబ్బతీస్తుంది. ముందు హెచ్చరిక చేస్తుంది. వినకపోతే ఆదేశాలు కష్టాలలో పడవలసిందే. ఆర్థికంగా కూడా ఆయా దేశాలు నష్టపోవచ్చు. ఆ దేశాలు అస్థిరతకు కూడా గురి కావచ్చు. అమెరికా చేసే పని ఇదే. ఇలా అన్ని దేశాలపై దాడి దాని లక్ష్యంకాదు. విధానం కాదు. ప్రతి దేశం సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలి. శాంతికోసం, విశ్వకళ్యాణం కోసం చేసే అణు పరీక్షలు మేము కాదనలేం. అయితే రెచ్చగొట్టే ధోరణి విజృంభిస్తే ఆ దేశం ప్రపంచ పటంలో నుంచి అదృశ్యం కావలసిందే. ఈ విషయాలు దేశాలు గ్రహించాలి. ●

# రోగనిర్ధారణ పరీక్షల దోపిడీని నియంత్రించేదెవరు?

**లకావత్ చిరంజీవి నాయక్**

ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు ఉన్నదే దోచుకునేందుకు అన్న చందంగా రోజురోజుకు అందినకాడికి దండుకుంటున్నారు. కొంచెం ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రులకు వెళ్తేచాలు జేబుకు చిల్లుపడుతోంది. అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ టెస్టింగ్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు రెచ్చిపోతున్నాయి. కొన్ని చోట్ల వైద్యుల సూచనలు లేకుండానే స్కానింగ్‌లు, టెస్టులు చేసేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్‌లో అమాయక ప్రజలను నిట్ట నిలువునా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజల దగ్గర నుండి వేలాది రూపాయలు అక్రమంగా, బహిరంగంగా వసూలు చేస్తున్నారు. ఆ దోపిడీని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి. అనుమతులులేకుండా స్కానింగ్‌సెంటర్ల ఏర్పాటు, అధిక ఫీజులు వసూళ్లు! యధేచ్ఛగా కొనసాగుతున్న దందా! సిటీలో వైద్యారోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో స్కానింగ్ సెంటర్లకు అడ్డూఅదుపు లేకుండాపోతుంది. స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్‌హోమ్స్ నిబంధనలను లెక్క చేయడం లేదు. అధికారులకు వీలున్నప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆయా సెంటర్ల మీద కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కొంత మంది సిబ్బంది స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల నుంచి ముడుపులు తీసుకొని వీటివైపు కన్నెత్తి చూడటం లేదు. స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు రెన్యువల్ ఉండదు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌ల్లో ధరల పట్టికలను ప్రదర్శించకుండా రిఫరల్ డాక్టర్లకు కమిషన్లు ఇచ్చి అందినంత దోచేస్తున్నారు. ఆర్థికంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కొంతమంది స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి ధరలను పెంచారనే మాట అక్కడక్కడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు ప్రజలకు సేవలందించాల్సిన ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు అందినంత దోచుకుంటున్నాయి. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా సరే వారి దోపిడీ మాత్రం ఏమాత్రం ఆగడం లేదు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ఈ దోపిడీ దందా భారీగానే సాగుతోంది. అవసరాన్ని బట్టి ధరలను పెంచేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. నగరాలలో, పట్టణాలలో, మండల కేంద్రంలోని, వీరి అవినీతికి అడ్డుఅదుపు లేకుండాపోతుంది. జ్వరాల సీజన్ ఉన్నప్పుడు ప్రజలను ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వివిధరకాల అనారోగ్యాలకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్, ఎం.డి డాక్టర్‌ను ఆశ్రయించడంతో



ప్రతి వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలు చేయించాలని వైద్యులకు అనుకూలంగా ఉన్నటువంటి ప్రైవేట్ ల్యాబ్‌కు పంపి పెదోళ్లనడ్డి విరుస్తున్నారు. ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా ప్రజల దగ్గర నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ అటు ప్రైవేట్ వైద్యులకు తమ ల్యాబ్‌ల నుండి కమిషన్ పొందుతున్నారు. పరీక్షలలో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్నా కనీసం 500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు మందులు రాస్తూ మెడికల్ షాపులో వచ్చే ఆదాయాన్ని పెంచి, మెడికల్ షాప్ నుండి కూడా కమిషన్ పొందుతున్నారు. కొన్ని ల్యాబ్‌లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్తకణాల సంఖ్య తక్కువగా ఉన్నట్లు, మరికొన్ని పెద్దపెద్ద కార్పొరేట్ ఆస్పత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికంగా ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తున్నాయి. ఆయా ల్యాబ్‌లలో చూసి నిర్ధారించే వైద్యులు, టెక్నీషియన్లు, ప్రామాణికంగా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తున్నారని రోగుల దగ్గరనుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాలను తుంగలోతొక్కి వైద్యులు రోగుల్లో భయాన్ని కలిగిస్తూ అక్రమంగా అందినకాడికి దోచుకుంటూ ఉన్నారు. అవసరం లేకుండా వైద్యులు స్కానింగ్, ఎక్సరే తప్పనిసరి అని రోగులనుకోరుతూ బలవంతంగా స్కానింగ్,ఎక్సరే చేయిస్తున్నారు. ఈ మధ్యకాలంలో రోజురోజుకు చిన్నపిల్లలకు విపరీతంగా జ్వరాలు, దగ్గు,జలుబు వివిధ రకాల అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అయితే వారు తప్పని పరిస్థితుల్లో పిల్లల డాక్టర్ దగ్గరికి పోయినప్పుడు స్కానింగ్,ఎక్సరే రాస్తూ అక్రమంగా అధికంగా, బలవంతంగా తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తూ బిల్డింగ్‌ల మీద బిల్డింగులు నిర్మించుకుంటున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్ ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకున్నా వాటిని ఆసరా చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్య ప్రజల జేబుకు చిల్లుపడుతుంది. అయితే ఇది దోపిడీ పర్వంపై ప్రజలు ఇబ్బందులపై గతంలో అధికారులు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ స్కానింగ్ సెంటర్‌లో, ల్యాబ్‌లలో నిర్వాహకులు అడ్డగోలుగా బిల్లులను తీసుకుంటూ ఆర్థికంగా, దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీబిల్లులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లక్షలాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం, ఇటు ప్రజలు, అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్‌లపై జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం తుతూ మంత్రంగానే జరుగుతుంది. తెలుగురాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో, పట్టణకేంద్రాలలో స్కానింగ్ సెంటర్‌లో, ప్రైవేట్‌ల్యాబ్‌లో జరుగుతున్న ఈ మోసాన్ని సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి. ●

# ప్రజావాక్కు



## చైనాని వదలని కరోనా భూతం

కరోనా మహమ్మారి తాను మూడేళ్ల క్రితం తొలుత ఉనికిలోకి వచ్చిన దేశం చైనాని ఇంకా వీడిపోవడం లేదు. ప్రపంచదేశాల్ని రెండేళ్ల పట్టిపీడించిన మహమ్మారి ప్రస్తుతానికి అన్ని చోట్లా అదుపులోనే ఉన్నా చైనాలో మాత్రం వేలకొద్దీ కేసులు ఇప్పటికీ నమోదవుతున్నాయి. మిగతా దేశాలు కరోనాతో సహజీవనం అన్న లైన్‌లో దాన్నిఎదుర్కోగా చైనా మాత్రం దాన్ని ఢీకొట్టడం అన్నలైన్ తీసుకుంది. జీరో కొవిడ్ విధానం అమలు చేస్తూ అందులో భాగంగా పెద్దఎత్తున టెస్టింగ్ చేయడం, లాక్‌డౌన్‌లు అమలు చేయడంలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తోంది. బహుశ ఆ విధానం సరైనది కాదు. తాత్కాలికంగా బాగా పనిచేసిన విధానాన్ని దీర్ఘకాలికంగా అమలు చేయడంవల్ల నష్టమే ఎక్కువ. నెలల తరబడి లక్షలాది మంది ఇళ్ల దాటలేని స్థితిలోనే ఉండడం, ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా చిక్కుల్ని తెస్తుంది. మిగతా దేశాలు భిన్నమైన విధానం పాటించడం వల్ల ప్రజల్లో వైరస్‌చెలామణి అయి తన ప్రభావాన్ని కోల్పోయింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ఉద్యోగులంటే చులకన భావం తగదు!

అవసరమైతే కాళ్లు పట్టుకునే నైపుణ్యం ఉండాలని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ఉద్యోగులకు సూచించడం వారి అధికార దురహంకారానికి అద్దంపడుతున్నది. ఉద్యోగుల్లో మంత్రిగారికంటే ఉన్నత విద్యావంతులుంటారు. వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం మంత్రులకు తగదు. మంత్రులు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు వారిసొంత డబ్బులు ఇవ్వడంలేదు. ప్రజలు చెల్లించినపన్నుల నుంచి ఇస్తున్నారు. ఆ ఇచ్చే వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలి యదు. డి.ఎ బకాయిలు పేరుకుపోతున్నాయి. బాధ్యతారాహి త్యపాలనతో ఉద్యోగులకు నీతులుచెప్పే నైతికహక్కు కోల్పోయారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## స్పష్టత లేని జనసేన!

రానున్న ఎన్నికల్లో తన వ్యూహంపై జనసేన పార్టీకి స్పష్టత లేనట్లు అర్థమవుతుంది. ప్రభుత్వవ్యతిరేక ఓటు చీలనీయమన్నారు. నాకే అధికారం ఇవ్వమని తాజాగా కోరుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పూర్తికాలం పనిచేస్తున్న ప్రతిపక్షం గత ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకిదిగి నలభైశాతం ఓట్లు సాధించిన విషయం పవన్ కళ్యాణ్‌కు తెలియనిది కాదు. ప్రధాని రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూస్తున్నామని చెప్పి, ఇప్పుడు బిజెపి సహకారం అవసరం లేదన్నట్లు మాట్లాడుతున్నారు. నిలకడలేని ఆలోచనలతో ప్రజావిశ్వాసం పొందలేరు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## వైట్‌పేపర్ రివల్యూషన్

చైనీయులు దేశంలో తమకు ఏమాత్రం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవనిచెప్పేందుకు అనుసరిస్తున్నవైట్‌పేపర్ రివల్యూషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. చైనాలో కొవిడ్‌ను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ ప్రభుత్వంతీసుకువచ్చిన జీరోకొవిడ్ పాలసీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. అక్కడివిద్యార్థులు, యువత ప్రభుత్వ తీరుకు నిరసనగా తెల్ల కాగితాలను ప్రదర్శిస్తూ నిరసనకు దిగుతున్నారు. కొవిడ్‌ను కట్టడి చేసేందుకు ఇళ్లకు తాళాలు వేసి నిర్బంధం చేసిన కారణంగా అక్కడి ఒక బహుళ అంతస్తుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం. అక్కడి వాస్తవ పరిస్థితులను ప్రపంచానికి తెలియచేయడానికి ప్రయత్నిస్తున్న విదేశీ మీడియా ప్రతినిధులను తిట్టికొట్టి వేధించడం, తిప్పి పంపడం వంటి చర్యలు దారుణం. నిరసనకారుల హక్కులను కాలరాస్తూ వారిపై ఉక్కుపాదం మోపడాన్ని ఐక్యరాజ్యసమితి అడ్డుకోవాలి.

- చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

## వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్లరద్దులో భాగంగా రద్దుఅయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించిన ప్పటికీ వెయ్యినోటుని మాత్రంప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమే రెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపారలావాదేవీల్లో ప్రజలు చాలారకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజల కనీస అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం వెంటనే కొత్త వెయ్యి రూపాయల నోటుని తయారు చేసి విడుదల చేయాలి.

-పసునూరి శ్రీనివాస్,మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## భర్తీ చేయకుండా బదలీలా?

రాష్ట్ర హైకోర్టులోఇప్పటికే ఆరుగురు న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయవలసి ఉండగా ఇద్దరు న్యాయమూర్తులను ఆకస్మాత్తుగా బదలీ చేయడం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యాలు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. ఆపైన కోర్టుతీర్పుల ఉల్లంఘన కేసులు నాలుగువేల పైమాటే! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఈ విధంగా ఆకస్మిక బదలీలు చేయడం సరైన నిర్ణయంకాదు. పారదర్శకత లేని నిర్ణయాలతో వ్యవస్థలపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఆట

## భారత ఒలింపిక్స్ అసోసియేషన్

# తొలిమహిళా అధ్యక్షురాలిగా పిటిఉష!



**న్యూఢిల్లీ:** పరుగులరాణి పిటి ఉషకు అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలుచేపడుతున్నారు. 95 ఏళ్ల ఐఒఎ చరిత్రలో ఓమహిళ అధ్యక్షపదవిని చేపట్టడం ఇదే తొలిసారి. జాతీయ ఒలింపిక్ సంఘం హెడ్‌గా వ్యవహరిస్తున్న తొలి ఒలింపియన్ అంతర్జాతీయ పతకాలుసాధించిన క్రీడాకారిణిగాను ఉష రికార్డు సృష్టించారు. ఐఒఎ అధ్యక్షపదవికి వచ్చేనెల 10న ఎన్నికలు జరగనుండగా 58 ఏళ్ల ఉషమాత్రమే నామినేషన్ దాఖలుచేసారు. శుక్ర శనివారాల్లో అధ్యక్షపదవి కోసం ఎవరూ నామినేషన్ దాఖలుచేయలేదని రిటర్నింగ్ అధికారి ఉమేష్‌సిన్హా తెలిపారు. ఆఫీస్ బేరర్ల పోస్టులకోసం 24 నామినేషన్లు వచ్చాయి. దీనితో ఉషనే ఏకగ్రీవంగా ఎన్నిక అవుతున్నారు. మేరీకోమ్ నేతృత్వంలోని ఐఒఎ అథ్లెటిక్స్ కమిషన్ ఎంపికచేసిన ఎనిమిది మంది స్పోర్ట్స్‌పర్సన్స్ ఆఫ్ ఔట్‌స్టాండింగ్‌మెరిట్‌లో ఉష ఒకరు.

లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో సెకన్లో వందోవంతు తేడాతో కాంస్యపతకం గెలిచే ఛాన్స్‌మిస్ అయిన ఉష ఐఒయ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక వడం పట్ల సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గోల్డెన్ గర్ల్ పిటి ఉషకు అభినందనలు, ప్రఖ్యాత ఐఒఎ ఆఫీస్‌బేరర్లుగా ఎన్నికవుతున్న దేశక్రీడా హీరోలకు అభినందనలు, దేశం వాళ్లనుచూసి గర్విస్తోంది అని క్రీడా న్యాయ శాఖమంత్రి కిరణ్‌రిజిజు ట్వీట్‌చేసారు. పయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా ఫాన్స్ పిలిచే ఉషను ఈ ఏడాది జులైలో బిజెపిరాజ్యసభకు నామినేట్‌చేసింది. 2000వ సంవత్సరంలో ఆమె అథ్లెటిక్స్‌నుంచి రిటైర్ అయ్యారు. ఆసియా క్రీడల్లో 11 పతకాలు సాధించిన ఉష, 1986లో సియోల్‌లో జరిగిన ఆసియా క్రీడల్లోనే నాలుగుపతకాలు సాధించారు. 1983నుంచి 1998 వరకూ ఆసియన్ ఛాంపియన్‌షిప్‌లో 14 స్వర్ణాలుసహా 23 పతకాలను ఉష గెలుచుకున్నారు.

ఉష పూర్తిపేరు పిల్లవుల్లకాండి తెకేప్రరంబిల్ ఉష. కేరళలోని కోజికోడ్‌సమీపంలో కుట్టాలిలో 1964 జూన్ 24న ఉషజన్మించింది. 1977లో ఒఎం నంబియార్ అనే స్పోర్ట్స్‌కోచ్ ఉషను గుర్తించారు. బక్కపలచగా ఉండి వేగంగా నడిచే ఆమె మంచి స్ప్రింటర్ అవుతుందని భావిం చిన ఆయన కోచింగ్ ఇవ్వడంప్రారంభించారు. 1982లో ఢిల్లీలోనిర్వహించిన ఏసియన్ గేమ్స్‌లో 100 మీటర్ల 200మీటర్ల విభాగాల్లో ఉష రజత పతకాలుసాధించారు. సిఐఎస్‌ఎఫ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే వి.శ్రీనివాసన్‌ను ఉష 1991లో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడున్నాడు.





## ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు

### ధోనీయే నాకు స్ఫూర్తి: రుతురాజ్ గైక్వాడ్

**కాన్పూర్:** 'లిస్ట్:ఎ' క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు బాదిన తొలి బ్యాటర్‌గా రుతురాజ్‌గైక్వాడ్ రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలోభాగంగా ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈమహారాష్ట్ర బ్యాటర్ 159 బంతుల్లో 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 109 బంతుల్లో సెంచరీచేసిన రుతురాజ్ 138 బంతుల్లో 150 పరుగులుపూర్తిచేసాడు. 49వ ఓవర్‌కు ముందు 147 బంతుల్లో 165 పరుగులతో నిలిచిన గైక్వాడ్ అసాధారణ రీతిలో బ్యాటింగ్‌చివరివరకూ 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంటే 40 బంతుల్లో 120 పరుగులు రాబట్టాడు. ఐపిఎల్‌లో సిఎస్కే తరపున ఆడిన రుతురాజ్ ధోనీనుంచి తానెంతో నేర్చుకున్నట్లు చెప్పాడు. జట్టు గెలుస్తున్నప్పుడు అతిగా స్పందించకపోవడం, భావోద్వేగాలనను నియంత్రించుకుని న్యూట్రల్‌గా ఉండటాన్ని చెన్నై సూపర్‌కింగ్ ఆడేసమయంలో ధోనీనుంచే నేర్చుకున్నట్లు తెలిపాడు. ఆకాశ్‌చోప్రా ఛానల్‌లో మాట్లాడిన గైక్వాడ్ జట్టు ఓడినా సరే డ్రెస్సింగ్‌రూమ్‌లో ధోనీ సానుకూల ధృక్పథం నింపేందుకు యత్నించేవాడన్నాడు.

ధోనీ సపోర్టుతో క్లిష్టపరిస్థితుల్లోనూ జట్టు ఏకతాటిపై ఉండేదని, టీమ్ స్పిరిట్‌పెరగడానికి మహీసాయం అమూల్యమని రుతురాజ్ వెల్లడించాడు. మ్యాచ్ ఓడిన తర్వాతప్రతి ఒక్కరూ 15 నిమిషాలపాటు సైలంట్ అయిపోయేవారు. కానీ మహీభాయ్‌ప్రెజంటేషన్‌నుంచి తిరిగొచ్చాక మమ్మల్ని సౌకర్యవంతంగాఉంచేవాడని, రిలాక్స్ బాయ్స్ ఇలా జరుగుతుందనేవాడని అన్నాడు. గెలిచినా ఓడినా జట్టు స్ఫూర్తి ఒకేలా ఉండేలా ధోనీచూసేవాడన్నాడు. ధోనీ వైఖరి తనను ఎంతో ఇంప్రెస్‌చేసిందని రుతురాజ్ అన్నాడు. ఓటమివస్తే టీమ్‌లోనే రకరకాల గ్రూప్‌లుంటాయి కానీ సిఎస్కేలో కింగ్ ధోనీ అలా జరగనీయలేదన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీ సమావేశాలు కూడా తక్కుసేపే ఉంటాయని, రెండులేదా మూడునిమిషాలు మాత్రమే ఉంటుందని, డిన్నర్‌ప్లాన్ ఉంది కాబట్టి అంతా రెడీ అయి వచ్చేయండి అని ధోనీ మాతో చెప్పేవాడని, సిఎస్కే ప్రతిసారి గెలవడం సాధ్యం కాదని మాకు అర్థం అయ్యేలా చెప్పేవాడన్నాడు.

## బిసిసిఐ మీటింగ్‌కోసం రోహిత్, ద్రవిడ్‌లకు పిలుపు



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌లను బిసిసిఐ ప్రత్యేక సమావేశానికి రావాలనికోరింది. డిసెంబరు ఒకటిన బంగ్లాదేశ్ పర్యటనకు భారత జట్టు బయలుదేరి వెళ్లనుంది. ఈలోపే రోహిత్‌ద్రావిడ్‌తో బోర్డుపెద్దలు మాట్లాడనున్నారు. వారిద్దరితోపాటు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీతోను చర్చలు జరుపుతారు. ముంబయిలో జరిగే సమావేశానికి సెలక్షన్‌కమిటీ బాధ్యతలనుంచి తప్పుకుంటున్న సెలక్టర్లుకూడా హాజరుకానున్నారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టుప్రదర్శనపై ఈ భేటీలో రివ్యూ నిర్వహిస్తారు. టి20లు వన్డేలు, టెస్టులకు వేర్వేరు కెప్టెన్లు, కోచ్‌ల నియామకం అంశంకూడా చర్చకురానుంది. భారత జట్టు టి20 ప్రపంచకప్ ఫైనల్‌చేరలేకపోవడంతో బిసిసిఐ ముందు చేతన్‌శర్మ ఆధ్వర్యంలోని సెలక్షన్‌కమిటీపై వేటువేసింది. పొట్టిఫార్మాట్‌లో హార్ధిక్ పాండ్యను కెప్టెన్‌గా నియ మించాలని, ఆఫార్మాట్‌లోకోచింగ్ బాధ్యతలను ధోనీకి అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. మీటింగ్ జరుగుతుంది. ఎప్పుడో చెప్పలేను. బంగ్లాదేశ్‌కు బయలుదేరి వెళ్లేముందు రోహిత్ రాహుల్‌ను కలుస్తాం. కొన్ని అంశాలు చర్చించాల్సి ఉంది. రివ్యూలాంటిదేం లేదు. వచ్చే వరల్డ్‌కప్‌కోసం ప్లాన్‌చేసుకోవాలి. మనకు ఎలాంటి మార్పులు కావాలో రోహిత్,రాహుల్ ఇద్దరికీ తెలుసు. స్ప్లిట్ కెప్టెన్సీ, కోచ్‌కోసం కోచ్; కెప్టెన్‌తో పాటు సెలక్టర్లతోకలిసి సమావేశం ఏర్పాటుచేసి ఓనిర్ణయానికి వస్తామని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. ఈసారి బిసిసిఐ సమావేశంలో టి20 జట్టుకోసం ప్రత్యేకంగా కోచ్; స్ప్లిట్ కెప్టెన్సీ, టి20ల్లో కెప్టెన్సీనుంచి తప్పుకోవాలని రోహిత్‌ను కోరే ఛాన్స్‌లేకపోలేదు.

## జట్టు ఓటమితో బెల్జియంలో ఫాన్స్ అల్లర్లు!



**దోహా:** ప్రపంచకప్‌లో తమజట్టు ఓడిపోయిందని బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ఘర్షనలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. ఆజట్టు ఫిఫా వరల్డ్‌కప్‌లో మొరాకో చేతిలో ఓటమి పాలయింది. ఈ ఓటమిని జీర్ణించుకోలేని బెల్జియం అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు దిగారు. ఒక కారు, రెండు ఎలక్ట్రిక్‌బైకులకు నిప్పు పెట్టారు. సాయంత్రం ఏడుగంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. పోలీసు పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ ఎక్కడా గుంపులు కట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పలువురి నిరసనకారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక జర్నలిస్టుసహా పలువురికి గాయాలయ్యాయి. కర్రలు, ఇతర ఆయుధాలతో వీధుల్లోకి వచ్చిన ప్రజలు వాహనాలకు నిప్పుపెట్టారని అతికష్టం మీద పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని తెలుస్తోంది. ప్రపంచకప్ గ్రూప్ ఎఫ్‌లో భాగంగా బెల్జియం, మొరాకో తలపడ్డాయి. ఈమ్యాచ్‌లో ఎవరూ కూడా మొరాకో విజయం సాధిస్తుందని అనుకోలేదు. అయితే ఈప్రపంచకప్ ఆరంభంలోనే పలు సంచనలనాలు నమోదయిన సంగతి తెలిసిందే. ఇదే విరుసలో మొరాకోకూడా బెల్జియంను 2:0తో ఓడించింది. ఆట మొదటినుంచి మొరాకోజట్టు ఎటాకింగ్ గేమ్ ఆడింది. ఫస్టాఫ్‌లో ఎలాంటి గోల్స్ నమోదుకాలేదు. అయితే సెకండాఫ్‌లో మరింత చెలరేగిన మొరాకోజట్టు దూకుడుపెంచింది. రెండుగోల్స్ సాధించి బెల్జియంను ఆత్మరక్షణలో పడేసింది. ప్రత్యర్థిపై బెల్జియం జట్టు ఒక్కగోల్‌కూడా చెయ్యలేకపోయింది. దీనితో బెల్జియం ఓటమి మూటగట్టుకుంది. ఫిఫా ప్రపంచకప్‌ల చరిత్రలోనే మొరాకోకు ఇది కేవలం మూడో విజయమే కావడం గమనార్హం.

## ఫిఫా టోర్నీనుంచి కెనడా నిష్క్రమణ

**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌నుంచి మరోజట్టు నిష్క్రమించింది. ఆతిథ్యజట్టు ఖతార్ సెనెగల్‌చేతిలో ఓటమి పాలయి ఇంటిదారిపట్టింది. ఇపుడు కెనడా కూడా అదేబాటలో ఉంది. క్రోయేషియాతో జరిగిన మ్యాచ్‌లో తేలిపోయిన కెనడా 4:1 తేడాతో ఓటమిపాలై వరల్డ్‌కప్‌నుంచి ఎలిమినేట్ అయిపోయింది. ఈ మ్యాచ్‌లో కెనడాకు అదిరే ఆరంభం లభించినప్పటికీ ఆధిక్యం కాపాడుకోలేకపోయింది. గత మ్యాచ్‌లో బెల్జియం చేతిలో 1:0తేడాతో ఓడిన కెనడా జట్టు ఎంతో పట్టుదలతో కనిపించింది. మొరాకోతో మ్యాచ్‌ను డ్రాచేసుకున్న క్రోయేషియాకూడా గెలుపుకోసంకృషిచేస్తోంది. ఈక్రమంలోనే మ్యాచ్‌మొదలైన వెంటనే దూకుడుగాఉన్న కెనడా 70 సెకన్లలోనే తొలిగోల్‌చేసింది. ప్రపంచకప్‌లో మ్యాచ్ మొదలైన తర్వాత అత్యంత వేగంగా గోల్‌చేసిన జట్టుగా కెనడా నిలిచింది. అయితే తొలిగోల్‌షాక్‌నుంచి తేరుకున్న క్రోయేషియా బలంగాకట్టడిచేసింది. 36వ నిమిషంలో తొలిగోల్‌చేసింది. 44వ నిమిషంలో క్రోయేషియా ప్లేయర్ మార్కో లివాజా మరోగోల్‌చేసాడు. దీనితో ఫస్టాఫ్‌ను 2:1 ఆధిక్యంతో ముగిచింది. సెకండాఫ్‌కూడా క్రోయేషియా దూకుడుపెంచింది. మరో రెండు గోల్స్‌చేసింది. ఆటచివరికి 4:1 తేడాతో కెనడా ఓటమిపాలయింది. దీనితో ప్రపంచకప్‌నుంచి నిష్క్రమించిన రెండోజట్టుగా కెనడా నమోదయింది.

## ఒక్కో వ్యాపారాన్ని మూసేస్తున్న అమెజాన్

**వాషింగ్టన్, నవంబరు 28:** ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-కామర్స్ వ్యాపార సంస్థల్లో ఒకటైన అమెజాన్ ఇటీవల వరుసగా తన వ్యాపారాలను మూసివేస్తోంది. మన దేశంలో అమెజాన్‌డాట్‌కామ్ కేవలం వారం రోజుల వ్యవధిలో తన మూడవ వ్యాపారాన్ని మూసివేసింది కంపెనీ. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజం దేశంలో ఖర్చులను తగ్గించుకోవడం కష్టతరంగా మారటంతో మరో వ్యాపారానికి ఫుల్ స్టాప్ పెట్టేసింది. హోల్‌సేల్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్ డిస్ట్రిబ్యూషన్‌ను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. అమెజాన్ డిస్ట్రిబ్యూషన్ తాజా నిర్ణయం వల్ల కర్ణాటకలోని బెంగళూరు, మైసూర్, హుబ్లీ నగరాల చుట్టుపక్కల ప్రాంతాల్లోని దుకాణాలకు డిస్ట్రిబ్యూషన్ సేవలను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న కస్టమర్లు, భాగస్వాములను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిలిపివేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. దేశంలో కిరాణా, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ బి2బి ఆఫర్ల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడాన్ని కొనసాగించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అమిత్ అగర్వాల్ నేతృత్వంలోని అమెజాన్ ఇండియా దాదాపు దశాబ్దపు కార్యకలాపాల్లో లాభదాయకతను పొందడం చాలా కష్టమైంది. భారత దేశంలో అమెజాన్ ఇప్పటివరకు 6.5 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టబడింది. అయితే లాభదాయకత అస్పష్టంగానే ఉండడంతో ఇటీవల సంచనల నిర్ణయాలు తీసుకుంటోంది.




వేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నవంబరు 24న అమెజాన్ అకాడమీని, నవంబరు 25న అమెజాన్ ఫుడ్‌ను నిలిపి

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, నవంబరు 28:** అంతర్జాతీయ సానుకూల సంకేతాల ప్రభావంతో గతవారం స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అదే ధోరణి ఈ వారం ప్రారంభమైన సోమవారం కూడా కనబరచాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం, ప్రధాన కంపెనీల షేర్ల పుంజుకోవడం కూడా సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీలు జీవితకాల గరిష్టాలకు చేరాయి. చైనాలో జీరో కొవిడ్ పాలసీకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా ఆసియా షేర్లు సోమవారం ఉదయం స్తబ్ధుగా ప్రారంభమయ్యాయి. దీంతో మన సూచీలు కూడా స్వల్ప నష్టాలతో ప్రారంభమయ్యాయి. కాసేపటికే కోలుకున్నాయి. చైనాను కొవిడ్ పట్టిపీడిస్తున్న వేళ ఆ దేశ చమురు దిగుమతులు తగ్గే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ క్రూడాయిల్ 2 డాలర్ల మేర క్షీణించడంతో దేశీయ సూచీలకు కలిసొచ్చే అంశంగా మారింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రయోజనం కలిగించే అంశంగా మారడంతో దేశీయ మార్కెట్లపై ఇన్వెస్టర్లలో సానుకూలత ఏర్పడింది. అంతర్జాతీయంగా బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 3.11 శాతం క్షీణించి 81.03 వద్ద ట్రేడయింది. ఉదయం సెన్సెక్స్ 62.077 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 211.16 పాయింట్లు లాభపడి 62,504.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10 పాయింట్లు పెరిగి 18,562.75 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.66గా ఉంది.




## జిడిపి అంచనాలు ఎస్‌అండ్‌పి డౌన్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** భారత్ జిడిపి వృద్ధిరేటు అంచనాల్లో ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ స్టాండర్డ్ అండ్ పూర్ కోత పెట్టింది. 2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 7శాతం వృద్ధి రేటు నమోదు చేయొచ్చని అంచనా వేసింది. గతంలో భారత వృద్ధి రేటు 7.3 శాతంగా ఉండొచ్చని పేర్కొన్న ఆ సంస్థ, తాజాగా అంచనాల్లో 30 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2024 ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను కూడా రేటింగ్ సంస్థ తగ్గించింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 6శాతం వృద్ధి రేటు నమోదవ్వొచ్చని పేర్కొంది. ఈ యేడాది చివరి వరకు దేశ ద్రవ్యోల్బణం 6శాతం కంటే ఎగువనే ఉంటుందని తెలిపింది. ప్రపంచవ్యాప్త పరిణామాల కారణంగా పసిఫిక్ దేశాల సెంట్రల్ బ్యాంకులపై ఒత్తిడి కొనసాగుతుందని అంచనా వేసింది.

## వాహనాలకు మళ్లీ కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ప్రభుత్వ వాహనాల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రభుత్వ పాత వాహనాలను స్క్రాప్‌గా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆ వాహనాల్ని రద్దు చేస్తూ స్క్రాప్‌గా మార్చేలా ముసాయిదాగా నోటిఫికేషన్ జారీ చేసినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. 2023 ఏప్రిల్ 1 నుంచి దేశంలో 15యేళ్లు దాటిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలను రద్దు చేయనున్నట్లు ఆ నివేదిక తెలిపింది. రాష్ట్ర కార్పొరేషన్లు, రవాణా శాఖల బస్సులు, ఇతర వాహనాలకు ఈ కొత్త నియయం తప్పనిసరి. రాబోయే 30 రోజుల్లో దీనికి సంబంధించిన సూచనలు, అభ్యంతరాలను కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ కోరింది. 15 యేళ్లపైబడిన భారత ప్రభుత్వ వాహనాలన్నింటినీ స్క్రాప్‌గా మారుస్తామని, దీనికి సంబంధించిన విధి, విధానాల్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపినట్లు అగ్రికల్చర్ కార్యక్రమం 'ఆగ్రో విజన్' ప్రారం భోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఓల్డ్ గవర్నమెంట్ వెహికిల్స్‌ను రద్దు చేస్తున్నట్లుగా ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన అధికారిక ఫైల్‌లో సంతకం చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అన్ని రాష్ట్రాలకు పంపాను. ఆయా ప్రభుత్వాలు రాష్ట్రస్థాయిలో వెహికల్ స్క్రాపేజ్ పాలసీని అమలు చేయాలని కోరారు.



## సిప్ ఇన్వెస్టర్లతోనే మెర్సిడెస్‌కు పోటీ

**ముంబై, నవంబరు 28:** లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడిస్ బెంజ్ భారత్‌లో ఇన్వెస్టర్ల 'సిప్' సాధనం తమకు పోటీ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సిప్ అనేది సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు సంక్షిప్త రూపం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్ని రోజులకు ఒకసారి అంటే వారం, పక్షం, మాసం కోరుకున్నంత దీని ద్వారా ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. కానీ ఇప్పుడు ఈ సిప్ లగ్జరీ కార్ల అమ్మకాల వృద్ధికి అవరోధమని మెర్సిడిస్ బెంజ్ ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ సంతోష్ అయ్యర్ వ్యాఖ్యానించారు. బెంజ్ కార్లను సాధారణంగా ధనవంతులే కొనుగోలు చేస్తుంటారు. వారికి ప్రతి నెలా సిప్ రూపంలో పెట్టుబడులనేవి కార్ల కొనుగోలుకు అడ్డుకాబోవు. కనుక ఎగువ మధ్యతరగతి వారిని లక్ష్యంగా చేసుకుని సంతోష్ అయ్యర్ ఇలా మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో భార్ బిలియనీర్ల పరంగా మూడో అతిపెద్ద దేశం కావడం విశేషం. సిప్‌లు మాకు పోటీదారులు. సిప్ పెట్టుబడుల సైకిల్‌ను విచ్చినం చేయగలిగితే, భారీ వృద్ధి వస్తుంది అని అయ్యర్ చెప్పారు. కరోనా క్రాష్ తర్వాత ఈక్విటీ మార్కెట్లలోకి పెద్దఎత్తున రిటైల్ ఇన్వెస్టర్లు ప్రవేశించారు. వీరి రాకతో సిప్ పెట్టుబడులు కూడా పెరిగాయి. ప్రతి నెలా 12వేల కోట్ల రూపాయలు సిప్ రూపంలో ఈక్విటీ పథకాల్లోకి పెట్టుబడులుగా వస్తున్నాయి. విషయం ఏమిటంటే బెంజ్ కంపెనీ సెప్టెంబర్ తన చరిత్రలోనే అత్యధికంగా విక్రయాలు జరిగాయి. పాశ్చాత్య ప్రపంచంలో మాధిరిగా కాకుండా భారత్‌లో సామాజిక భద్రత రక్షణ పెద్దగా లేని విషయాన్ని సంతోష్ అయ్యర్ ప్రస్తావించారు.



## వాణిజ్యం

### కుమార్తె వల్లే బిస్లరీ అమ్మకం

**ముంబై, నవంబరు 28:** బిస్లరీ వ్యాపారాన్ని టాటాలు హస్తగతం చేసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ డీల్ విలువ దాదాపు రూ.7వేల కోట్లుగా ఉంది. నీటి వ్యాపారంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగిన కంపెనీ అమ్మాల్సిన పరిస్థితి ఎదుకొచ్చిందో తెలుసుకుందాం. బిస్లరీని తదుపరి స్థాయి విస్తరణకు తీసుకెళ్లేందుకు తగిన వ్యక్తి లేనందునే కంపెనీని విక్రయించాలని నిర్ణయించినట్లు బిస్లరీ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ చౌహాన్ తెలిపారు. అయితే ఆయన కుమార్తె జయంతి చౌహాన్ బిస్లరీ వ్యాపార వృద్ధిని దృష్టిసారించకపోవడం కూడా ఈ నిర్ణయానికి దారితీసినట్లు తెలుస్తోంది. అందుకే దశాబ్దాలుగా ఉన్న వ్యాపారాన్ని టాటాలకు విక్రయించాలని నిర్ణయించారు. శీతల పానీయాల వ్యాపారంలో రమేష్ చాలా అనుభవజ్ఞులు. తాజా ఒప్పందంతో రెండు సంవత్సరాల పాటు కంపెనీ నిర్వహణని చేపట్టి ఆ తర్వాత దానిని టాటా గ్రూప్‌కు అప్పగి



స్తారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనిపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. టాటాగ్రూప్ బిస్లరీని బాగా నడుపుతుందని సెలహన్ కొద్దిరోజుల క్రితం అన్నారు. కంపెనీని అమ్మటం బాధాకరంగా ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బిస్లరీ ఒక లాభదాయకమైన కంపెనీ. కంపెనీకి సారథ్యం వహిస్తున్న రమేష్ చౌహాన్‌కు వారసురాలుగా ఒక కుమార్తె ఉంది. కానీ జయంతి ఫ్యాషన్ డిజైన్ కోర్సు చేశారు. దీనికి తోడు ఆమె లండన్‌లో ఫోటోగ్రఫీ, ఆధునిక డిజైన్‌లో తన ఆర్ట్‌కోర్సును పూర్తిచేశారు. అయితే 37 యేళ్ల జయంతి చిన్నప్పటి నుంచి విదేశాల్లోనే గడిపారు. అలా ఆమె తన 24యేళ్ల వయస్సులో తండ్రి బాటలో వ్యాపారంలోని అడుగుపెట్టారు. అలా 2011లో ముంబై కార్యాలయాన్ని పర్యవేక్షించడం ప్రారంభించింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో కంపెనీ వ్యాపారాన్ని తరువాతి స్థాయికి తీసుకెళ్లేందుకు బిస్లరీని టాటాలకు విక్రయించాలని నిర్ణయించడం జరిగింది. జయంతి పూర్తిస్థాయిలో వ్యాపారంపై దృష్టిసారించలేకపోతున్నందున లాభదాయకంగా నడుస్తున్న కంపెనీని టాటాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. రమేష్ చౌహాన్ 1969లో బిస్లరీ బ్రాండ్‌ను ఇటాలియన్ వ్యాపారవేత్త నుంచి ఈ కంపెనీని కొనుగోలు చేశారు. ప్రస్తుతం కంపెనీకి మొత్తం 133 తయారీ ప్లాంట్లున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.